www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 14 నవంబర్ 2025

5

అన్నమయ్య

కిడ్నీ దొంగలను కఠినంగా శిక్షించాలి

- ఐద్వా జిల్లా కన్వీనర్ భాగ్యమ్మ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లెలో మహిళ మృతి కారణమైన దొంగలను కఠినంగా శిక్షించాలని, ప్రధాన సూత్రధారి డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులును అతనికి సహకరించిన వారందరిని కఠినంగా శిక్షించి జీవిత ఖైదు విధించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఎం.భాగ్యమ్మ డిమాండ్ చేశారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రాణం పోయాల్సిన డాక్టర్లే డబ్బుకు దాసోహమై పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ ప్రాణాలు తీస్తున్నారన్నారు. ఇలాంటి ఘటనలపై సమాజం కానీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పేద ప్రజలు, మహిళలను ప్రైవేట్ హాస్పిటల్స్ వారు లక్ష్యంగా చేసుకుని పీడిస్తున్నారన్నారు. పుట్టగొడుగుల్లా ప్రయివేటు ఆస్పత్రులు పుట్టుకొస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కేసులో దోషులను కఠినంగా శిక్షించి, యమున కుటుంబానికి న్యాయం చేయాలని మహిళా సంఘం నాయకులు ఎస్ రెడ్డి ప్రసన్న, ఎస్‌జి.అంజలి, ఎం.రేవతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భృతి..అంతా భ్రాంతి!

- రూ.3 వేల కోసం యువత ఎదురుచూపులు
- ఉద్యోగమూ లేదు.. భృతీ లేదు..!
- 17 నెలలైనా అమలుకు నోచని హామీ
- ఇతర రాష్ట్రాలకు యువత వలస
- వర్క్ ఫ్రం హోం పేరుతో వివరాల సేకరణ..
- ఊసే లేని జాబ్ కేలండర్

మెగా డిఎస్‌సితో సరిపెట్టారు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

కూటమి అధికారంలోకి వస్తే ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని అందులో భాగంగా యువగళం పథకం ద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగాలిస్తాం. ఉద్యోగం వచ్చే వరకూ నెలకు రూ.3 వేల భృతి చెల్లిస్తామని కూటమి ప్రభుత్వ పాలకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ. అయితే ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం విస్మరించింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరి 17 నెలలైనా దాని ఊసే ఎత్తడం లేదు. మూడు నెలల క్రితం వర్క్ ఫం హోం అంటూ నిరుద్యోగుల వివరాలు సేకరించిన ప్రభుత్వం నేటికీ వర్క్ చూపలేదు. జిల్లాలో 54 వేల మంది దాకా అర్హులైన వారు ఉన్నారు. వీరు ఉద్యోగాల కోసం నిరుద్యోగులకు ఎదురుచూపులు తప్పడం లేదు.

ఇతర రాష్ట్రాలకు యువత వలస

ఎంటెక్, బీటెక్, డిగ్రీ ఇతర వృత్తి విద్య కోర్సులను చేసిన నిరుద్యోగులు ఉద్యోగాల కోసం కర్నాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు పరుగులు పెడుతున్నారు. ప్రతి ఏటా జాబ్ కేలండర్ ప్రకటిస్తామన్న ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చొరవ చూపడం లేదంటూ నిరుద్యోగులు విమర్శలు గుప్పిస్తున్నారు.

ఊసే ఎత్తని కూటమి పాలకులు

ఇంటికో ఉద్యోగం.. అంతవరకూ నిరుద్యోగభృతి అంటూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఊరూరా ప్రచారం చేశారు. నమ్మి అధికారం కట్టబెట్టిన యువతను పాలకులు వంచించారు. జిల్లాలో ఇంటర్ సమానమైన వృత్తి విద్య, డిగ్రీ, పీజీ, బీటెక్ తదితర కోర్సులు పూర్తి చేసిన యువతీ యువకులు దాదాపు మూడు లక్షల మంది ఉన్నారు. ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి సారించలేదు. జిల్లాలో భూమి, నీటి వనరులు ఉన్నప్పటికీ ఒక్క కొత్త పరిశ్రమను స్థాపించలేదు. ప్రభుత్వం నుంచి తీపి కబురు వస్తుందేమోనని ఎదురుచూస్తున్న యువతకు నిరాశే ఎదురవుతోంది. ఉద్యోగాల భర్తీ గురించి.. నిరుద్యోగ భృతి చెల్లింపు గురించి పాలకులు నోరు మెదపడం లేదు.

గత ప్రభుత్వంలో సచివాలయ ఉద్యోగాలు మాత్రమే

గత ప్రభుత్వం తొలి రెండేళ్లలోనే 4 లక్షల సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేసి సరిపెట్టింది. వాలంటీర్లు నియమించి లక్షల ఉద్యోగాలు ఇచ్చామంటూ ప్రచారం చేసుకుంది. కూటమి ప్రభుత్వం ఉపాధి కల్పన దిశగా ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. కనీసం యువతకు నిరుద్యోగ భృతి కూడా చెల్లించలేదు. అధికారంలోకి రావడం కోసం హామీలు ఇచ్చి.. తర్వాత విస్మరించడం పట్ల ప్రభుత్వంపై యువత అసంతృప్తి వ్యక్తం చేస్తోంది.

మెగా డిఎస్‌సితో సరిపెట్టారు

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయగానే మెగా డిఎస్‌సి ఫైల్‌పై తొలి సంతకం చేశారు. 16 నెలలకు డిఎస్‌సి పూర్తిచేసి రాష్ట్రంలో 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో జాబ్ కేలండర్ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తారని యువత ఆశపడింది. 17 నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

నిరుద్యోగ భృతికి అర్హత

కనీసం డిప్లమో లేదా డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసి, వయస్సు 20 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగం లేదా ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్న వారు ఈ పథకానికి అర్హులు కాదు. ఇపిఎఫ్ అకౌంట్ లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. కుటుంబానికి 5 ఎకరాల కన్నా తక్కువ భూమి ఉండాలి. నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదు. కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు ఉండకూడదు.పింఛన్ పొందుతున్న వారు ఈ పథకానికి అనర్హులు.

పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

ప్రతి జిల్లాకు పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి. ఉద్యోగం కల్పించేంత వరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలి. నిరుద్యోగ భృతి పేద విద్యార్థులకు పరీక్ష ఫీజులకు తోడ్పడుతుంది.

- రఘునాథ్‌రెడ్డి, బీటెక్, పులివెందుల.

జాబ్ కేలండర్ ప్రకటించాలి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఏటా జాబ్ కేలండర్ నిరుద్యోగులకు ప్రకటించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని విస్మరించింది. ఇంటికో ఉద్యోగం లేకపోతే డిగ్రీ పూర్తి చేసిన ప్రతి నిరుద్యోగికీ నెలకు రూ.3 వేల భృతి అందిస్తామని కూటమి నాయకులు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఉద్యోగాలు ఇవ్వలేదు. భృతి ఇవ్వలేదు. ఇంత వరకు ఆ హామీ అమలు గురించే పట్టించుకోకపోవడం దారుణం.

- శివకుమార్, జిల్లా కార్యదర్శి, డివైఎఫ్ఐ, కడప.

కిడ్నీ రాకెట్ కేసులో విచారణ వేగవంతం

- మదనపల్లెలో జిల్లా వైద్యాధికారుల బృందం
- డయాలసిస్ కేంద్రం, ప్రభుత్వ, గ్లోబల్ ఆస్పత్రుల్లో విచారణ

ప్రభుత్వాస్పత్రిలో విచారణ చేస్తున్న జిల్లా అధికారుల బృందం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె పట్టణ కేంద్రంగా సంచలనం రేకెత్తించిన కిడ్నీ రాకెట్ ఉదంతంపై రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారి చక్రధర్‌రావు ఆదేశాల మేరకు గురువారం చిత్తూరు డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలిదేవి బృందం మదనపల్లెకు వచ్చారు. ఈ బృందంలో సీనియర్ సర్జన్ డాక్టర్ హరగోపాల్, అనస్తీషియన్ డాక్టర్ సాయికిషోర్, ఫిజీషియన్ డాక్టర్ హమీదుల్లా, ఆఫీస్ స్టాఫ్ ఫణిభూషణ్ ఉన్నారు. ఈ ఐదుగురి బృందం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలపై ఆరా తీశారు. ఇక్కడ నుంచి కిడ్నీ రాకెట్ ఆపరేషన్ జరిగిన పరిణామాలపై ఆరా తీశారు. డయాలసిస్ టెక్నీషియన్ బాలరంగడు పాత్ర, శ్రీసత్యసాయి జిల్లా కదిరి ఆస్పత్రికి చెందిన మరో డయాలసిస్ టెక్నీషియన్ మెహరాజ్ పాత్రపై ఆరా తీశారు. ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. డయాలసిస్ సెంటర్ నిర్వాహకులు అపోలో మేనేజర్ ముఖేష్‌తో మాట్లాడి పలు వివరాలు సేకరించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో వైద్యులతో సమావేశమై డయాలసిస్ కేంద్రం పనితీరు, ఇక్కడికి వస్తున్న కిడ్నీ బాధితుల వివరాలను సేకరించారు. అనంతరం ఆపరేషన్ ద్వారా విశాఖపట్నానికి చెందిన మహిళ యమున కిడ్నీని తీస్తూ ఆమె మృతికి కారణమైన గ్లోబల్ ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో జరిగిన పరిణామాలపై ఆరా తీశారు. పూర్తి నివేదికను రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులకు అందిస్తామని డిసిహెచ్ఎస్ పద్మాంజలి దేవి తెలిపారు.

యమున మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి

మదనపల్లె పట్టణ కేంద్రంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన యమున మృతదేహానికి గురువారం తిరుపతి రుయాలో పోస్టుమార్టం ప్రక్రియ పూర్తి అయిందని రెండో పట్టణ సిఐ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన కిడ్నీ మార్పిడి కేసులో పటిష్టమైన సాక్షాదారులను సేకరించేందుకు నిపుణులైన ఫోరెన్సిక్ వైద్యులచే పోస్టుమార్టం నిర్వహించాలని మదనపల్లె ప్రభుత్వాసుపత్రి వైద్యులను కోరామని తెలిపారు. ఇక్కడ నిపుణులైన వైద్యులు లేని కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో తిరుపతి రుయాలో ఫోరెన్సిక్ వైద్య నిపుణుల పర్యవేక్షణలో పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులుపై ఎ1గా కేసు నమోదు చేశామని, ఏడుగురిపై కేసు నమోదు కాగా వారిపై చీటింగ్, స్మగ్లింగ్, ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ ఆర్గాన్స్ వంటి పలు సెక్షన్‌లపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన బెంగళూరుకు చెందిన డాక్టర్ కోసం ప్రత్యేక బృందంతో గాలింపు చేపట్టామని, త్వరలోనే అతన్ని అదుపులోకి తీసుకొని మరిన్ని వివరాలు సేకరించి అరెస్టు చేస్తామన్నారు. ప్రత్యేక బృందం చే లోతుగా పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామన్నారు.

యమున (ఫైల్ ఫొటో)

ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

- ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన, మదనపల్లె పట్టణ కేంద్రంగా సాగిన కిడ్నీ మార్పిడి ఆపరేషన్ ఉదంతంపై రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. గురువారం మార్కెట్ కిమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన మంత్రి కిడ్నీ రాకెట్ ఉదంతంపై విలేకరులతో మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేపట్టి మహిళ ప్రాణాలు పోవడానికి కారణమైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేద న్నారు. జిల్లా వైద్యాధికారిగా ఉంటూ ఇలాంటి వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వ వైద్యుడే ఇలాంటి వాటికి ఊతమిచ్చే విధంగా వ్యవహరిస్తూ స్వతహాగా ఆసుపత్రి ఏర్పాటు చేసి ఇలాంటి వాటికి కేరాఫ్ అడ్రస్‌గా మారడం చాలా దురదృష్ట కరమన్నారు. అతనిపై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, ఇందులో ప్రమేయమున్న అందరిని కఠినంగా శిక్షిస్తామని, ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ 1994 యాక్ట్ ప్రకారం కిడ్నీ మార్పిడి చేయాలంటే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరని పేర్కొన్నారు. గ్లోబల్ ఆసుపత్రికి అలాంటి అనుమతులు లేవని, ఈ సమస్యను తేలికగా తీసుకోవడం లేదన్నారు. పోలీసులు సైతం ఇప్పటికే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారని, లోతుగా దర్యాప్తు చేస్తున్నారన్నారు. చిత్తూరు డిసిహెచ్ఎస్ ఆధ్వర్యంలో ఓ ప్రత్యేక వైద్యబృందాన్ని ఏర్పాటు చేశామని, ఈ కిడ్నీ రాకెట్ ఉదంతంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి నివేదిక ఆధారంగా బాధ్యులపై క్రిమినల్ కేసులతో పాటు శాఖపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వైద్య వృత్తిలో ఉంటూ ఇలాంటి దురాగతాలకు పాల్పట్టడం దుర్మార్గమని అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని మరోసారి స్పష్టం చేశారు. ఇలాంటివి పురాతపుత్వం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత స్థాయి కమిటీతో అన్ని ఆసుపత్రులను తనిఖీలు చేపట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కత్తివారిపల్లె గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటున్న శ్రీనివాసులు

కత్తివారిపల్లెలో దాహార్తిని తీర్చండి

- వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలోని మాలేపాడు గ్రామం, కత్తివారిపల్లి ప్రజల దాహార్తిని తీర్చాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం కత్తివారిపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన ప్రజలతో మమేకమై గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. తమ గ్రామంలో రెండు నెలలుగా నీళ్లు రావడం లేదని, వ్యవసాయ బోర్లు ఉన్న రైతులు దయతలిస్తే నీళ్లు పట్టుకుంటున్నామని, నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోయారు. వీధిలైట్లు వెలగడం లేదని, రోడ్లు సక్రమంగా లేకపోవడంతో రాత్రి పూట తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. తమ గ్రామానికి శ్మశాన స్థలం కేటాయించామని రెవిన్యూ అధికారులు చెబుతున్నా ఇప్పటివరకు చూపించలేదన్నారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరు నెలలుగా నీళ్లు లేకపోతే ప్రజలు ఎలా బతకాలని ప్రశ్నించారు. సమస్య పరిష్కరించడానికి అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. కత్తివారిపల్లి ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వివక్ష చూపుతున్న అధికారులపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కత్తివారిపల్లిలో తక్షణం దాహార్తిని తీర్చాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, శ్మశాన సమస్య, మురుగునీటి కాలువల సమస్య, రోడ్ల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను కూడగట్టి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, వెంకటలక్ష్మి, అరుణ, రేణుక, శ్రీనివాసులు, ఆదినారాయణ, నరసింహులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

న్యుమోనియాపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రతి ఒక్కరూ న్యుమోనియాపై అవగాహన కలిగి ఉండాలని మండలంలోని నగిరిమడుగు పిహెచ్‌సి వైద్యులు నయీమ్, రిచార్డ్ అన్నారు. ప్రపంచ న్యూమోనియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని నగిరిమడుగులో ప్రజలకు అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూమోనియా అనేది ఊపిరితిత్తుల్లో వచ్చే తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ అన్నారు. ఇది బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వంటి సూక్ష్మజీవుల వలన సంభవిస్తుందన్నారు. ఈ వ్యాధి వలన ఊపిరితిత్తుల్లో గాలి సంచులు వాపు చెంది, వాటిల్లో ద్రవం చేరి ఆక్సిజన్ అందక శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బందికరంగా మారుతుందన్నారు. న్యూమోనియాను నివారించడానికి బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తద్వారా వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ రామాంజులు, సూపర్‌వైజర్ శారద, సిబ్బంది పురుషోత్తం, అమృత, సరోజ, క్రిష్ణవేణి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వలన ఆపద సమయాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వారు అవుతామని సామాజిక సేవకురాలు సాగుబడి లావణ్యరెడ్డి అన్నారు. గురువారం వెల్విషర్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో స్థానిక ఎన్‌టిఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువత పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గురువారం పుట్టినరోజు జరుపుకున్న వారందరికీ మంచి జరగాలన్న ఉద్దేశంతో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివరాం, కుటుంబ సభ్యులు సాగుబడి ఆనంద రెడ్డి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అమరావతి, వినోద్, వినయ్, నరసింహులు, మేఘసాథ్, అనిత, రాజగోపాల్, శివకుమార్, పాల్గొన్నారు.

వికలాంగులకు నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-రాయచోటి

వికలాంగుల ఉపకరణాల కొరకు శుక్రవారం ఉదయం 9 గంటలకు పట్టణంలోని బాలికల జడ్‌పి హైస్కూల్‌లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా సమ్మిళిత విద్య సమన్వయకర్త జనార్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం సంబంధించి 18 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులు హాజరుకావాలని కోరారు. హాజరయ్యే విద్యార్థులు సదరం సర్టిఫికెట్, యుడిఐడి కార్డు, ఆధార్, రేషన్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తమ వెంట తీసుకురా వాలన్నారు. నిర్ధారణ పరీక్షలు తర్వాత వికాలంగుల పిల్లలకు అవసరమైన బ్యాటరీ సైకిల్, వీల్ చైర్, ట్రై సైకిల్, వినికిడి యంత్రాలు మంజూరు చేస్తామన్నారు.

క్రెడిట్ చోరీ స్కాంలో చంద్రబాబు దిట్ట

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని తాను చేసినట్లు గొప్పలు చెప్పుకోవడంలో చంద్ర బాబు గొప్పదిట్ట అని వైసిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు. 18 నెలల కూటమి ప్రభు త్వం పాలనలో ఒక గజం స్థలం కూడా సేకరించుండా అర్హులకు ఒక సెంటు స్థలం పట్టాగా కూడా ఇవ్వకుండా.. గృహ నిర్మాణం కోసం ఒక పైసా కూడా ఖర్చు చేయకుండా వైసిపి హయాంలో జరిగిన పక్కా గృహాల నిర్మాణా లన్నింటిని తానే చేసినట్లు చెప్పుకోవడంలో చంద్రబాబును మించి న వారు ఎవరూ లేరన్నారు.

ఉత్తమ ప్రిన్సిపల్‌గా డాక్టర్ స్వర్ణలత

ప్రజాశక్తి-రాజంపేట : అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలతను అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం వారు ఉత్తమ ప్రిన్సిపల్‌గా గుర్తించి అవార్డును అందజేయడం జరిగిందని కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి తెలిపారు. యూనివర్సిటీ అప్రిసియేషన్ అవార్డ్స్-2025లో భాగంగా జెఎన్‌టియు విశ్వవిద్యాలయ విసి హెచ్. సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ప్రొఫెసర్ వి.సత్యనారాయణ ఈ అవార్డును అందించారని తెలిపారు. అవార్డు పొందిన ప్రిన్సిపల్‌ను అన్నమాచార్య విశ్వవి ద్యాలయ విసి డాక్టర్ ఇ.సాయిబాబారెడ్డి, కళాశాల యాజమాన్యం ప్రశంసించి అభినందనలు తెలిపారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

ప్రజాశక్తి-రాజంపేట

జనసేన పార్టీ రాజంపేట ఐటి కో-ఆర్డినేటర్ ఇడిమడకల సాయి శ్రీనివాస్ మన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గురువారం మైక్ సెట్ వితరణ చేశారు. ఉదయం ప్రార్థన, ఇతర కార్యక్రమాల కోసం మైక్ సెట్ అవసరం ఉందని ఉపాధ్యాయులు సాయి శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఆయన జనసేన నాయకుల చేతుల మీదుగా గురువారం పాఠశాలకు మైక్ సెట్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు పత్తి మణి, కోలాటం హరికృష్ణ, ముత్యాల చలపతి, నారదాసు రామచంద్ర, పాఠశాల కమిటీ చైర్మన్ నాగరాజు, టిడిపి నాయకులు ఈడిమడకల కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ధ్యేయం

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన టిడిపి నూతన కార్యాలయాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. చాలా ఏళ్లుగా రాయచోటిని పట్టిపీడిస్తున్న కరువును వెలిగల్లు ప్రాజెక్టు, నాగిరెడ్డి రిజర్వాయర్ ద్వారా కుడి ఎడమ కాలువలను ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు నీరును అందించి నియోజకవర్గంలోని రైతులను ముందుకు తీసుకుపోవడమే తన ధ్యేయమన్నారు. జలజీవన్‌మిషన్‌కు దాదాపుగా రూ.395కోట్లు మంజూరు చేయించి త్వరగా పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ ఎడమ కాలువ ఏర్పాటు చేసి చిన్నమండెం, సంబేపల్లి గ్రామాలలోని చివరి ఎకరం వరకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వెలిగల్లు ప్రాజెక్టు ఎడమకాల ద్వారా గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాలకు చివరి ఎకరం వరకు నీరు అందేటట్లు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. వెలిగల్లు ప్రాజెక్టు ఎడమ కాలువ పనుల కోసం దాదాపుగా రూ.25కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ రెండు కాలువలు పూర్తయితే నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నీటిని అందించడమే కాకుండా భూగర్భ జలాలను సైతం పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో పాలఎకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు, ఎపిఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు మూగిరెడ్డప్ప, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిడిపి, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మదనపల్లి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

చైర్మన్‌గా జంగాల శివరాం, వైస్ చైర్మన్‌గా రామిశెట్టి ఆంజనేయులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గురువారం స్థానిక నీరుగుట్టువారిపల్లి మార్కెట్ యార్డ్‌లో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్, కూటమి నాయకులు సాయిలోకేష్, రాందాస్ చౌదరి, జనసేన జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబురెడ్డి, సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి విజయభారతి హైస్కూల్ చైర్మన్ డాక్టర్ ఎన్. సేతు, టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ళ విద్యాసాగర్, టిడిపి నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్ హాజరయ్యారు.మదనపల్లికి వచ్చిన మంత్రులకు ఆయా పార్టీల నేతలు ఘనంగా స్వాగతం పలికారు. టమోటా మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గం చైర్మన్‌గా జంగాల శివరాం, వైస్ చైర్మనుగా రామిశెట్టి ఆంజనేయులు, డైరెక్టర్లుగా చల్లా నరసింహులు, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఇడగొట్టి రెడ్డి శేఖర్, లక్ష్మీపతి, బి.మణి, బర్నేపల్లి సంధ్యారాణి, బి.ప్రమీల, శ్యామలమ్మ చేత మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగదీష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మంత్రులు, అతిథులు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపి రైతులకు న్యాయం జరిగేలా సేవలందించాలని సూచించారు. అనంతరం మంత్రి నాదెళ్ల మనోహర్ మాట్లాడుతూ మదనపల్లె మార్కెట్ యార్డ్ పాలకవర్గం పెద్ద మనసుతో సామరస్యంగా సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ మదనపల్లి నుంచి అత్యధిక ధరలకు టమోటాలు ఎగుమతి చేసే దిశగా మార్కెట్‌ను అభివృద్ధి చేయాలన్నారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ బాబుతోఅన్ని కార్య క్రమాలు సక్రమంగా కొనసాగు తున్నాయన్నారు. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ వై.ఎస్.జగన్ రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర నాయకులు అడపా సురేంద్ర, రామిశెట్టి రత్నమయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గం, చిత్రంలో మంత్రులు

పురోగతికి నోచని అర్బన్ హౌసింగ్ కాలనీ నిర్మాణాలు

- వసతులు లేమితో లబ్ధిదారులకు తప్పని తిప్పలు
- అందుబాటులో లేని హౌసింగ్ ఎఇ

బద్దిపల్లి లేఅవుట్‌లో మట్టి రోడ్డు

వీధిలోకి వెళ్లే దారిలో ఏపుగా పెరిగిన చెట్లు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నిరుపేదలకు సొంతింటి కలను సహకారం చేయాలనే సదుద్దేశ్యంతో హౌసింగ్ కాలనీలను ఏర్పాటు చేసింది. అక్కడ గృహ నిర్మాణాలు పురోగతికి నోచుకోలేదు. బి.కొత్తకోట నగర పంచాయతీ సర్వే నెంబర్ 1022 బద్దిపల్లి లేఅవుట్, కురవోనికుంటలో హౌసింగ్ నిర్మాణాల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన రోడ్డు సౌకర్యం, వీధుల్లో అడ్డుగా ఉన్న రాళ్లతోపాటు చివరి వీధిలో ఇళ్ల మధ్యన ఏపుగా పెరిగిన చెట్లు, మొక్కలతో నిర్మాణాలు చేపట్టడానికి వీలు కావడం లేదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. పట్టణంలోని ఐదు సచివాలయాలకి ఇంజినీరింగ్ అసిస్టెంట్లు లేకపోవడం, హౌసింగ్ పనుల కోసం డిప్యూటేషన్ మీద సొంత పట్టణానికి చెందిన ఒక ఇంజనీరుని అర్బన్ ఎఇగా నియమించారు. ఆయన ఎప్పుడు అందుబాటులో ఉంటారో, ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొందని లబ్ధిదారులు చెబుతున్నారు. ఎఇ గురించి ఎవరైనా అడిగితే ఫీల్డ్ మీద ఉంటాడని చెబుతారు కానీ, సదరు అధికారి ఫీల్డ్ మీద ఉన్న దాఖలాలు లేవని వాపోతున్నారు. హౌసింగ్ నిర్మాణాల్లో పురోగతిలో ఎటువంటి మార్పు లేదన్నారు. అర్బన్ ఎఇని నియమించి నెలలు గడుస్తున్నా,రెండు పునాదులు మాత్రమే నిర్మించడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హౌసింగ్ కాలనీలలో వసతులు పెంచి,గృహాలు నిర్మించుకునేందుకు సహకరించాలని కోరుతున్నారు.

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి :'చమర్తి'

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జగన్మోహన్‌రాజు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని ప్రజల సమస్యలు అధికారులు వేగంగా పరిష్కరించాలని అధికారులను రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు కోరారు. గురువారం మండలంలో మండల అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించి త్వరగా వారి సమస్యలు తీర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను తమదని ప్రజలందరికీ అండగా నిలుస్తామన్నారు. వైసిపి పాలనలో పెద్ద ఎత్తున భూకబ్జాలు జరిగాయన్నారు. కనీస వసతులు కల్పించడంలో ఘోర పరాజయమైందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి రోడ్లు భూ ఆక్రమణలు , భూమి ఆన్‌లైన్ సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఖాజాబీ, ఎస్ఐ నరసింహారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ప్రసాద్, మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, సింగిల్ విండో చైర్మన్ అమరేశ్వర్‌రాజు, మాజీ సింగల్ విండో చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - నందలూరు

వ్యాధిగ్రస్తులు వైద్యులు, సిబ్బంది సూచనలు సలహాలు పాటించడంతోపాటు ఆరు నెలల పాటు మందులు వాడితే పూర్తిస్థాయిలో క్షయ వ్యాధి దూరమవుతుందని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శరత్ కమల్, డాక్టర్ కార్తీక్‌విశ్వనాథ్ అన్నారు. ప్రధానమంత్రి టిబి ముక్తాభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 13మంది క్షయ రోగులకు నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ దత్తత తీసుకున్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వ్యాధి సోకిన వారు ఆరు నెలల పాటు ఉచితంగా ప్రభుత్వం అందించే మందులను వాడడంతో పాటు బహిరంగ ప్రదేశాలలో ప్రజలలో తిరగకుండా మాస్కులు కచ్చితంగా వాడాలన్నారు. తద్వారా వ్యాధి నుండి బయటపడవచ్చున్నారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో అధిక శక్తి లభిస్తుందన్నారు. క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంట్లో కూడా మాస్కు ధరించి ఉండాలన్నారు. అనంతరం రెండు నెలలకు సరిపడా పౌష్టిక ఆహార పదార్థాలను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి సుబ్రహ్మణ్యం, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ప్రణీత్, శివరాం సిహెచ్‌ఒ వెంకటనారాయణ, ఎమ్ ఎల్ హెచ్‌పి ఆరీఫ్, మాజీ మార్కెటింగ్ డైరెక్టర్ బెస్త సుబ్రహ్మణ్యం, టిడిపి తుమ్మాది శివకుమార్, తాజ్ మార్ట్ సయ్యద్ అష్ఫల్, శివ నరసింహులు, పఠాన్ మేహార్ ఖాన్, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-గాలివీడు

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదప డతాయని ఎంఇఒ పిల్లి నాగరాజు తెలిపారు. గురువారం రవిచంద్ర, గౌతమ్ పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి గౌరవం తీసుకురా వాలన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. విద్య మనిషిని జ్ఞానవం తుణ్ణి చేస్తే, క్రీడలు మనిషిలో జీవన పాఠాలను నేర్పిస్తా యన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా జీవితంలో భాగస్వామ్యం అయి నప్పుడు పరిపూర్ణత గల మనిషిగా ఎదుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజ మాన్యం సైజు థామస్, షింటో ఇమ్మనుయెల్, ప్రధానో పాధ్యా యులు గౌస్ మోద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

మాదక ద్రవ్యాలలు వాడకం వల్ల జీవితాలు నాశనమవుతాయని ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వరాల రమేష్ పేర్కొన్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్‌లో భాగంగా ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటపల్లిని దత్తకు తీసుకున్నారు. ఈ సందర్భంగా చౌటపల్లిలో మానవహారం నిర్వహించి ప్రతి ఇంటికి తిరిగి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాఆలకు దూరంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ముఖ్యంగా గంజాయి, పొగాకు, మద్యం వంటి మారకద్రవ్యాల సేవించడం వల్ల కేన్సర్. నోటి పుండ్లు, జీర్ణాశ యం పుండ్లు, ఊపిరితిత్తులు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. దీంతోపాటు పక్షపాతం కూడా వస్తుందన్నారు. ఎవరైనా డ్రగ్స్ అక్రమంగా విక్రయిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972కి కాల్ చేయాలని తెలిపారు. యువత కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, వాలంటీర్లు పాల్గొన్నారు

ఉద్యోగుల క్రీడా జట్లు ఎంపిక

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 11,13 తేదీలలో రాయచోటిలోని డిఎస్ఎ క్రీడా మైదానం జిల్లా స్థాయిలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపికలు విజయ వంతంగా నిర్వహించ బడ్డా యని జిల్లా క్రీడా భివృద్ధి అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉద్యోగుల కోసం అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, చేస్, కబడ్డీ, లాన్ టెన్నిస్, క్యారమ్స్, హాకి, బాస్కెట్బాల్, ఫుట్బాల్, కోకో కోకో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, వాలీబాల్, యోగా, బెస్ట్ ఫిజిక్యూ , రెస్లింగ్ (కుస్తీ), డాన్స్, మ్యూజిక్ ,షార్ట్ ప్లే విభాగాల్లో పోటీలు నిర్వహిం చబడ్డాయిన్నారు. ఈ పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లా క్రీడా జట్లకు ఎంపిక చేశారున్నారు. ఎంపికైన ఈ జట్లు రాబోయే నవంబర్ 19 నుంచి 22 వరకు విజయవాడ, గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలలో పాల్గొంటా రన్నారు. జిల్లా ఉద్యోగులు క్రీడా రంగంలో చురుకుగా పాల్గొనడం ఆనందదాయకంన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లాకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి- కలకడ

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించినట్లు కలకడ గ్రంథాలయశాఖ అధికారి అమరనాథ తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకొని జాతీయ గ్రంథాల వారోత్సవాలను ప్రారంభి స్తున్నట్లు ఆయన తెలిపారు.14వ తేదీన బాలల దినోత్సవం గ్రంథాల వారోత్సవాలు ప్రారంభం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమ నాయకుల, ప్రముఖులను స్మరించుట,17న కవి సమ్మేళనం, సెమి నార్లు, 18న పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పోటీలు నిర్వహించడం, 19న మహిళా దినోత్సవం, 20న అక్షరాస్యత కార్యక్రమం, వివిధ పోటీల్లో గెలిపిందిన వారికి బహుమతులు ప్రధానం, ప్రశంస పత్రాలు, అందజేయడం, మరియు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గ్రంథాల వారోత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. **బి.కొత్తకోట :** కురబలకోట శాఖగ్రంథాలయంలో శుక్రవారం నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కానున్నట్లు గ్రంథాలయాధికారి బి.చంద్రశేఖర్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ గంగయ్య, ఎంఇఒ ద్వారకనాథ్ రెడ్డి, ఐఒఆర్‌డి అశ్విని కరపత్రాలు అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి బి.చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ పరిషత్ ఆదేశాల మేరకు ఈ వారోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 14న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం 15న ప్రదర్శన,16న 6వ తరగతి విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు, 17ప మ్యూజికల్ చైర్స్, 18న 8,9,10, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ముఖ్యులు డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, గురించి వ్యాస రచన పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 19న 9,10, తరగతులకు మహిళ దినోత్సవం, దిశ చట్టం, మహిళా సాధికారతపై చర్చ, 20న ముగింపు వారోత్సవాల సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు. బి.కొత్తకోట గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ప్రమీల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వాతావరణ మార్పులపై అవగాహన

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల కేంద్రం చిన్నమండెం రైతు భరోసా కేంద్రంలో గురువారం సీజనల్ లైవ్లీహుడ్ మ్యాపింగ్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య రంగాలకు సంబంధించిన జీవనోపాధి అవకాశాలను గుర్తించడం, వాతావరణ మార్పుల ప్రభావాలను డిపిఎం వెంకట్ మోహన్ ఆధ్వర్యంలో చర్చించారు. ఈ సమావేశంలో రైతులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికా చర్యలపై విలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమానికి హాజరైన డిపిఎం మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా ఎండలు, అనతివృష్టి, అధిక వర్షపాతం వంటి పరిస్థితులు స్థానిక వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చుకోవడం, జీవనోపాధిని మెరుగపరుచుకోవడం వంటి పనులు చేయాలని సూచించారు.ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావాలంటే రైతులు, ప్రభుత్వ శాఖలు, భాగస్వామ్య సంస్థలు కలిసి పనిచేయడం అత్యవసరమని పేర్కొన్నారు. పంటల నిర్వహణ , ఉత్పత్తి సిద్ధతకు సంబంధించి సమయానుకూల వాతావరణ సూచనలు, స్థానిక ప్రణాళికలు ఎంతో కీలకమని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో వాతావరణ సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చిన్నమండెం ఎఒ గీత, వెటర్నరీ డాక్టర్ భాస్కర్, హార్టికల్చర్ ఆఫీసర్ సురేష్ బాబు, ఆర్ఒ, ఎస్ఎస్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మొరుసుకాపు నాయకుడు మద్దిరెడ్డి మృతి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మొరసు కాపు సంఘం స్థాపనలో కీలక పాత్ర పోషించిన కోగర మద్దిరెడ్డి అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. మండలంలోని సూర్పువారిపల్లికి చెందిన మద్దిరెడ్డి 2004లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేశారు. ప్రజల శ్రేయస్సు కోసం ఆయన అవిరాళ కృషి చేశారు. సమాజ సేవా కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషించి, మొరుసుకాపులకు గుర్తింపు గుర్తింపు తీసుకొచ్చారన్నారని సంఘ నాయకులు పేర్కొన్నారు. ఆయన మృతి మొరుసు కాపులకు తీరనిలోటని పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

క్వాంటం పెన్షన్‌ను అమలు పరచాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పెన్షనర్లకు క్వాంటం పెన్షన్‌ను గతంలో మాదిరే యథావిధిగా పునరుద్ధరించాలని ఎపి పెన్షనర్స్ పార్టీ మదనపల్లి శాఖ డిమాండ్ చేసింది. గురువారం స్థానిక సొసైటి కాలనీలో పెన్షనర్స్ పార్టీ కార్యాలయంలో మదనపల్లి శాఖ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అసోసియేట్ ప్రెసిడెంట్ సిఆర్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణ, కోశాధికారి తిమ్మయ్య, విశ్రాంత డిటి వెంకటరమణలు హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్‌సి కమిషన్ వేయాలని కోరారు. పెన్షనర్స్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీంలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. పెండింగులో ఉన్న కరువు భత్యాన్ని విడుదల చేయాలన్నారు.జిపిఎఫ్, ఎపిజిఆల్ఐ అరియర్స్ పూర్తిస్థాయిలో అర్హులైన వారందరికీ మంజూరు చేసి వయో వృద్ధులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ప్రతినిధులు జగన్మోహన్, ఇసి మెంబర్ ధనలక్ష్మి, శివ ప్రసాద్, మక్బూల్ బాషా, కృష్ణ కుమార్, శివ ప్రసాద్, రామచంద్రా రెడ్డి, ఎన్.వి నాయుడు పాల్గొన్నారు.

మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న శ్రీచందు

మదనపల్లె జిల్లాపై అధికారిక ప్రకటన చేయాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఈ నెల 28న జరిగే క్యాబినెట్ సమావేశంలో మదనపల్లె జిల్లా పై అధికార ప్రకటన చేయాలని మదనపల్లె జిల్లా సాధన సమితి నాయకులు శ్రీచందు రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాలు అందించారు. గురువారం మదనపల్లె మార్కెట్ యార్డు పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవానికి వచ్చిన మంత్రులను శ్రీచందు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జిల్లాల పునర్విభజన గత ప్రభుత్వం సహేతుకంగా చేయకపోవడం వల్ల రాష్ట్రంలో చాలా ప్రాంతాలు అనేక రకాలుగా నష్టపోయాయన్నారు. అన్ని అర్హతలు, సౌకర్యాలు ఉన్న మదనపల్లెను జిల్లా చేయాలని జిల్లా సాధనకై రెండేళ్లకుపైగా మహా ప్రజా ఉద్యమం చేశామన్నారు. 1911లో మదనపల్లె జిల్లా ఏర్పాటు కావాల్సి ఉన్నా, సరైన రాజకీయ నాయకులు లేక మదనపల్లె జిల్లా చిత్రపటం తెరలిపోయిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మదనపల్లె జిల్లా ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చాలన్నారు. ఈనెల 10న జరిగిన మంత్రివర్గ సమావేశంలో మదనపల్లె జిల్లాపై ఎలాంటి స్పష్టత రాలేదని, 28న జరిగే మంత్రివర్గ క్యాబినెట్ లో మదనపల్లె జిల్లా పై అధికారికంగా ప్రకటన చేసి స్పష్టత ఇవ్వాలని మంత్రుల బృందాన్ని కోరినట్లు తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో బహుజన సేన, బిసి నాయకులు జయశంకర్, గిన్నెల మనోహర్‌రెడ్డి, భానుప్రకాష్, రామచంద్రయాదవ్, సొట్టరెడ్డి శేఖర్, వవెంకటేష్, సయ్యద్‌బాష ఉన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-రామాపురం

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ కు దరఖాస్తు చేసుకోవాలని శ్రీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ అధినేత సిపి సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని స్థానిక గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ రామాపురం, వీరబల్లి మండలాల్లో అర్హులైనవారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కొత్త కనెక్షన్ల దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తు పాటుగా కొత్త రేషన్‌కార్డు, కార్డులోని సభ్యుల ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, రేషన్‌కార్డు ఉన్న కుటుంబ పెద్ద బ్యాంక్ అకౌంట్‌తో పాటు రెండు ఫోటోలు , కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలతోపాటు డిక్లరేషన్ ఫారం అందజేయాలన్నారు. కార్యాలయానికి రాలేనివారు గ్రామాలలో డెలివరీ వచ్చే ఆటోలో డ్రైవర్ వద్ద అందజేయవచ్చని చెప్పారు. ఆధార్ కార్డుకు తప్పనిసరిగా సెల్ నెంబర్ లింక్ అయి ఉండాలన్నారు. దరఖాస్తులు పరిశీలన అనంతరం అర్హులైన వారికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. రెండు మండలాల్లోనే అర్హులైన వారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

చిన్నమండెం ఎంపిడిఒగా ఆదినారాయణ

ప్రజాశక్తి-చిన్నమండెం

చిన్నమండెం ఎంపిడిఒగా ఆదినారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన బద్వేల్‌లో డిప్యూటీ ఎంపిడిఒగా ఉంటూ ఉద్యోగోన్నతిపై బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

SARADA COLLEGE OF EDUCATION, KADAPA.
B.Ed. Admissions Notification for 2025-26
Category "B" & "A" (Left over Seats)
Application are invited from eligible candidates for the Academic year 2025-2026, under Management and spot Admissions seats (B&A) left Over seats. Selection will be made as per the APSCHE Guidlines. Cell: 9440647902.
Kadapa PRINCIPAL

SRI NARAYANADRI COLLEGE OF EDUCATION, KADAPA.
B.Ed. Admissions Notification for 2025-26
Category "B" & "A" (Left over Seats)
Application are invited from eligible candidates for the Academic year 2025-2026, under Management and spot Admissions seats (B&A) left Over seats. Selection will be made as per the APSCHE Guidlines. Cell: 9494515166.
Kadapa PRINCIPAL

SRI SAI COLLEGE OF EDUCATION, BUDDAYAPALLI, KADAPA.
B.Ed. Admissions Notification for 2025-26
Category "B" & "A" (Left over Seats)
Application are invited from eligible candidates for the Academic year 2025-2026, under Management and spot Admissions seats (B&A) left Over seats. Selection will be made as per the APSCHE Guidlines. Cell: 7780362114.
Kadapa PRINCIPAL

DEEKSHITHA COLLEGE OF EDUCATION
TAKKOLU(Vi), SIDDOUT (M), KADAPA (Dist).
B.Ed. Admissions Notification for 2025-26
Category "B" & "A" (Left over Seats)
Application are invited from eligible candidates for the Academic year 2025-2026, under Management and spot Admissions seats (B&A) left Over seats. Selection will be made as per the APSCHE Guidlines. Cell: 8374435245.
Kadapa PRINCIPAL

VIJAYA LAKSHMI COLLEGE OF EDUCATION
D.C.ROAD, KADAPA.
B.Ed. Admissions Notification for 2025-26
Category "B" & "A" (Left over Seats)
Application are invited from eligible candidates for the Academic year 2025-2026, under Management and spot Admissions seats (B&A) left Over seats. Selection will be made as per the APSCHE Guidlines. Cell: 9959258721.
Kadapa PRINCIPAL

DR. PENUBALA PENCHALAIAH COLLEGE OF EDUCATION
RLY. KODUR, KADAPA.
B.Ed. Admissions Notification for 2025-26
Category "B" & "A" (Left over Seats)
Application are invited from eligible candidates for the Academic year 2025-2026, under Management and spot Admissions seats (B&A) left Over seats. Selection will be made as per the APSCHE Guidlines. Cell: 9966620639.
Kadapa PRINCIPAL

SRI KALYANI COLLEGE OF EDUCATION
CHINNARANGAPURAM, PULIVENDULA.
B.Ed. Admissions Notification for 2025-26
Category "B" & "A" (Left over Seats)
Application are invited from eligible candidates for the Academic year 2025-2026, under Management and spot Admissions seats (B&A) left Over seats. Selection will be made as per the APSCHE Guidlines. Cell: 9398904020.
Kadapa PRINCIPAL

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ శ్రీనివాస్

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి : ఎఒ

ప్రజాశక్తి- కలకడ

ఉలవ పంట అధిక దిగుబడి అధికంగా రావాలంటే రైతులు కాంప్లెక్స్ ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి ఎంఆర్.శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కోటగుడిబండ, కోన పంచాయతీలలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవగాహన కల్పించామన్నారు. ఈ రెండు పంచాయతీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులు వర్షాభావ పంటలైన ఉలవ పంటను ఈ సీజన్‌లో వేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం కాంప్లెక్స్ ఎరువులు వాడకం ద్వారా అధిక దిగుబడి పొందేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. కనుక ఎకరా ఉలవ పంటకు 25 కేజీల కాంప్లెక్స్ చెరువును వాడాలన్నారు. అలాగే కేజీ వేరుశనగ విత్తనాలను ఆరు మిల్లి లీటర్ల క్లోరి పైనిపాస్ శుద్ధి చేసి భూముల వేస్తే మొలకెత్తిన మొక్కలు చనిపోకుండా ఉంటాయన్నారు. చదరపు మీటర్ కు 44 మొక్కలు ఉండేలా రైతులు గుర్తించాలన్నారు. ఎకరాకు 80 కేజీల వేరుశనగ విత్తనాలు విత్తుకోవాలని రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.కార్యక్రమంలో సిబ్బంది ఇంద్రజ, శ్రావణి, అనిల్, రైతులుపాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న మదన్మోహన్

సబ్సిడీ ఉలవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రబి సీజన్ కొరకు మండల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 300 టన్నులు ఉలవలను 80 శాతం సబ్సిడీ కి పంపిణీ చేస్తోందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల ఇన్‌ఛార్జి యనమల మదన్మోహన్ తెలిపారు. ఉలవలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకాలు ఆర్‌బికె కార్యాలయం ముందు చూపించి ఉలవలను పొందవచ్చని తెలిపారు. మంత్రి సోదరుడు లక్ష్మీరసాద్‌రెడ్డి మండలంలో ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉన్నందున ప్రత్యేక చొరవ తీసుకొని చెరువులకి, కుంటలకి వెలుగుల్లు ప్రాజెక్టు ద్వారా నీరు వదిలి రైతులు ఎలాంటి నీటి సమస్య లేకుండా చేశారని తెలిపారు. మండలంలో రైతులకి ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి సోదరుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బందితోపాటు కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గోవింద వెంకటేశు, చిన్న గంగయ్య, సర్పంచ్ కేశవలు, లక్ష్మీనారా యణ ఉమా, కావలి ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే టిడిపి లక్ష్యం

ప్రజాశక్తి-కలికిరి: రైతుల అభివృద్ధే టిడిపి ప్రధాన లక్ష్యమని టిడిపి మండల అధ్యక్షుడు కెఎస్.షాబుద్దీన్ అన్నారు. గురు వారం కలికిరి మండలం గుండ్లూరు క్లస్టర్‌లో పల్లవోలు పంచాయతీ, గుండ్లూరు రైతులకి ప్రభుత్వం అందించిన సబ్సిడీ ఉలవల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వలన రైతులకు కూటమి ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో ఉలవలను అందిస్తోందని రైతులందరూ సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. సిఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుంటే, ఎమ్మెల్యే కిషోర్ కుమార్‌రెడ్డి పీలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ప్రజలు మన్ననలు పొందుతున్నారని కొని యాడారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలందరూ ఆయనకు సహకరించి టిడిపిని గెలిపిస్తే మరింత అభి వృద్ధి చేయడానికి ఆయన కృషి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో పల్లవోలు ఎంపిటిసి రమణ, ప్రదీప్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రతాప్ రెడ్డి, గుండ్లూరు సర్పంచ్ సైఫుల్ల, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రమీల, రామచంద్ర నాయకులు కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం, నిందితులతో సిబ్బంది

10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

రైల్వేకోడూరు రేంజి పరిధిలో 10 ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి.ఎ.శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు రేంజ్ అటవి ప్రాంతంలోని కెవిబావి సెక్షన్ పరిధిలో సిబ్బంది కూంబింగ్ నిర్వహించి అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న పదిఎర్రచందనం దుంగలతో పాటు కోడూరు మండలం, కె.బుడుగుంటపల్లె పంచాయతీ కన్న గుంట ఎస్‌టి కాలనీకి చెందిన నాగినేని చంద్ర, నాగినేని శివయ్య, నాగినేని సురేంద్ర అనే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కూంబింగ్‌లో ఎఫ్ఎస్ఒ మహేష్ కుమార్, ఎఫ్‌బిఒలు ఎం.నాగేశ్వర, ఎం.జనార్ధన పాల్గొన్నారని ఎఫ్ఆర్ఒ తెలిపారు.

ఆలయ నిర్మాణంలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో ఓం శక్తి అమ్మవారి ఆలయ నిర్మాణం సందర్భంగా రెండు గ్రూపుల మధ్య ఘర్షణ వాతావ రణం నెలకొంది. గురువారం పట్టణంలోని ఆర్‌టిసి నల్లగుట్టలో అమ్మవారి ఆలయం నిర్మాణం పనులు మొదలు పెట్టాలని ఓవర్గం అక్కడికి చేరుకుంది. అందుకు మరో వర్గం అడ్డు కోవడంతో అక్కడి పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ఘర్షణ సమాచారం అందుకున్న అర్బన్ సిఐ యుగంధర్ అక్కడికి చేరుకుని, రెండు గ్రూపులను పిలిచి విచారించారు. ఇందులో రమాదేవి గ్రూపు నుంచి గుడి నిర్మించాలని, తహశీల్దారు పట్టా కూడా ఇచ్చారని, దాంతోపాటు పంచాయతీ అధికారుల అనుమతి కూడా పొందామని సిఐకు తెలిపింది.ఇక్కడ ఓం శక్తి గుడి నిర్మిస్తే లేని పోనీ సమస్యలు తలెత్తుతాయని రామకృష్ణ గ్రూపు విన్నవించుకుంది. ఇరు గ్రూపుల వాదనలు విన్న తర్వాత సిఐ తహశీల్దారు దగ్గరకు వెళ్ళి సమస్య పరిష్కరించు కోవాలని, ఘర్షణలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ యుగంధర్ హెచ్చరించడంతో వివాదం సద్దుమణిగింది.